మేలు చేసిన పార్టీనే గెలిపించండి



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: వరం హైస్కూల్లో ఆసరా చెక్కు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, రామ్‌మనోహర్‌నాయుడు



గార: ఆసరా సభకు హాజరైన మహిళలు



శ్రీకాకుళం రూరల్: సింగుపురంలో ఆసరా చెక్కును మహిళలకు అందిస్తున్న మంత్రి ధర్మాన

- చంద్రబాబు హామీలను నమ్మి మోసపోవద్దు
- ఆసరా ఉత్సవాల్లో మంత్రి ధర్మాన, ఎమ్మెల్యే కిరణ్

శ్రీకాకుళం రూరల్/శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):

మహిళలకు మేలు చేసిన పార్టీకే మద్దతు ఇవ్వాలని, చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేటలో వరం హైస్కూల్లో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేషు అధ్యక్షతన, సింగుపురం పంచాయతీలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీను అధ్యక్షతన సింగుపురం, బైరి, కరజాడ, కిష్టప్పపేట గ్రామాల మహిళాతో ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిల్లపాదికీ ఆర్థిక భరోసా అందించి మహిళలను అందలం ఎక్కించిన ప్రభుత్వం ఇదేనన్నారు. నిత్యావసర ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని, మన రాష్ట్రంలోనే జగనన్న పేదల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో పేదలను మనలా ఆదుకుంటున్న పరిస్థితి లేదన్నారు. యువనాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఎన్నికలకు అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ట్యాబులు అందజేశారు. అంతకుముందు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్పదివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్లు పైడిశెట్టి జయంతి, మెంటాడ పద్మావతి, సర్పంచ్ గుండ ఆదిత్యానాయుడు, పార్టీ నాయకులు అంధవరపు సంతోష్, ప్రసాద్, బగ్గు అప్పారావు, గుండ మోహన్, నక్క శంకర్, యజ్జల గురుమూర్తి, పొన్నాన కూర్మారావు, చల్ల అలివేలు, పి.సుగుణారెడ్డి, టి.కామేశ్వరి, ఎం.ఏ రఫీ, జ్యోతి, సీపాన రామారావు, కనపల తేజ, మూల కృష్ణవేణి, ఎంపీడీఓ రామ్మోహన్, ఏపీఎం సుజాత, పంచాయతీ సెక్రటరీ రమేష్ తదితరులు పాల్గన్నారు.

కుటుంబాల్లో సంతోషం..

గార: ఐదేళ్ల ఆర్థిక అభివృద్ధితో కుటుంబాల్లో సంతోషం వచ్చిందని, గత ప్రభుత్వాల మాదిరిగా భయంతో బతకాల్సిన పనిలేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన తూలుగులో కొర్ని, కొర్లాం, వత్సవలస, కొమరవానిపేట, నిజామాబాద్ పంచాయతీల్లో ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు పూర్తి మాఫీ అని చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు ఆ తర్వాత పసుపు కుంకుమ పేరుతో ఐదేళ్ల చివరలో కొంత మొత్తం ఇచ్చి మోసం చేయడంతో బ్యాంకుల దగ్గరకు వెళ్లలేకపోయారన్నారు. పాదయాత్ర హామీ మేరకు సీఎం జగన్ రుణాన్ని నాలుగు విడతలుగా చెల్లించారన్నారు. మాయమాటలు చెప్పిన చంద్రబాబు కావాలా, ఇచ్చిన మాట అమలు చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి కావాలో ఆలోచించుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, మార్పు ధర్మారావు, కొయ్యాన నాగభూషణం, కన్వీనర్ పీస గోపి, పీస శ్రీహరిరావు, తెనుకోటి అప్పారావు, గంగు రామారావు, అంబటి ప్రమీల, ముంజేటి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణ, సుగ్గు లక్ష్మీనరసింహాదేవి, యాళ్ల నారాయణమూర్తి, మార్పు పృథ్వీరాజ్, శిమ్మ ధర్మరాజు, తాన్నె అప్పలరాజు, సుంకాన సురేష్, ముద్దాడ గోవిందరావు, ఆరంగి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అతివలకు ఆసరా..



ఎచ్చెర్ల: ఆసరా చెక్కును అందజేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆసరా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు గురువారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ లావేరు మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడతలో 1624 స్వయం సహాయక సంఘాల్లోని 17,568 మంది మహిళలకు రూ.15.19 కోట్లు అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, అమ్మఒడి తదితర సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు రుణాలను మాఫీ చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత మోసం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలందరూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపన రమణమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, పార్టీ నాయకులు కింతలి రమేష్ బాబు, బొంతు సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, లంకలపల్లి గోపి, స్థానిక సర్పంచ్ ఊర్లాపు లక్ష్మి, ఎంపీటీసీలు ఇనుపకుర్తి సతీష్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కొమ్మ కళావతి, ఎంపీడీఓ సురేష్, వెలుగు ఏసీ రవికుమార్, ఏపీఎం మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను గురువారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం బార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా బార్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాము, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు జి.వాసుదేవరావు, ఐఏఎల్ అధ్యక్షుడు ఇంటి గోవిందరావు, బీసీ న్యాయవాద సంఘం జిల్లా అధ్యక్షుడు ఆగూరు ఉమామహేశ్వరరావు, కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాదులు బి.జయంత్, నౌపడ విజయకుమార్, చంద్రమౌళి, కృష్ణంరాజు, బి.సత్యనారాయణ భవాని శంకర్ చంద్రమౌళి, సత్యనారాయణ, బి.వి.రమణ పాల్గొన్నారు.

రీజనల్ కో ఆర్డినేటర్‌ను కలిసిన యువనేత



వై.వి.సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలను గురువారం పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

సహజసిద్ధ వనరులే పర్యాటక స్థలాలు



నృత్యరూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గార: దేశంలో సహజసిద్ధ వనరులతో కూడిన పర్యాటక స్థలాలు అనేక ఉన్నాయని బుద్ధా పాఠశాల కరస్పాండెంట్ బి.ఎర్రన్న అన్నారు. గురువారం జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా యువ టూరిజం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పర్యాటకంపై విద్యార్థులు ప్రత్యేక నృత్య రూపకం ప్రదర్శించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.లలిత, శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

జి.సిగడాం: గెడ్డకంచరాం యూపీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు గురువారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు పి.మంగమ్మ, హెచ్‌ఎం మజ్జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు దుంగ వీరయ్య, నాయకులు వట్టి బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



అప్పలరాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, నాయకులు

ఎచ్చెర్ల: లావేరు మండల కేంద్రానికి చెందిన సచివాలయం కన్వీనర్ తోట అప్పలరాజును ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. అప్పలరాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు, బొంతు సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, లంకలపల్లి గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు



అవార్డు అందుకుంటున్న ఎర్ర సత్యనారాయణ

శ్రీకాకుళం: రాజస్థాన్‌లో గైస్ ఉదయ్ ఫౌండేషన్ నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో శ్రీకాకుళం నగరంలోని వరం హైస్కూల్ డ్రాయింగ్ ఉపాధ్యాయుడు, ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును మున్సిపల్ కమిషనర్ ఈ.ఓబులేసు చేతుల మీదుగా గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణను కమిషనర్, హెచ్‌ఎం పెంకి ఇంద్రామణి, ఉపాధ్యాయులు అభినందించారు.

‘సిద్ధం’ సభను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

జి.సిగడాం: ఈ నెల 27న భీమిలిలో నిర్వహించనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సిద్ధం శంఖారావం సభను విజయవంత చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ఉపాధ్యక్షుడు పేడాడ శ్రీరామ్మూర్తి కోరారు. దవళపేటలో పార్టీ కార్యకర్తలతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆనందపురం సచివాలయం పరిధిలో ఉన్న అబోతులపేట, దవళపేట, విజయరాంపురం గ్రామాల్లో ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, కంచరాన రామ్మోహన్‌రావు, పేడాడ శ్యామలరావు, కంచరాన రమణారావు, పేడాడ నారాయణరావు పేడాడ కృష్ణంరాజు, మొదలవలస రమణ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి



వైస్‌చాన్సలర్ రజనికి వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పూర్వపు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు టెర్మ్ చివరి రోజుల్లో చేపట్టిన ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు నియామకాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వర్సిటీలో వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజినికి గురువారం వినతిపత్రం అందజేశారు. రూలాఫ్ రిజర్వేషన్, నోటిఫికేషన్ లేకుండా నియమాలు చేశారని, వాటిని రద్దు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ రోస్టర్‌ను అమలు చేయకపోవటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వర్సిటీలో అంబేడ్కర్ చైర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దళిత ప్రజా సంఘాల నాయకులు కళ్లేపల్లి రాంగోపాల్, మిస్కా కృష్ణయ్య, దుర్గాసి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హోరా.. హోరీగా క్రీడా పోటీలు



ఉత్సాహంగా తలపడుతున్న క్రీడాకారులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయి ఆడుదాం-ఆంధ్రా పోటీలు గురువారంతో ముగిశాయి. చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజీ క్రీడా మైదానంలో ఈ పోటీలు నిర్వహించారు. జెడ్పీ సీఈఓ ఆర్.వెంకట్రామన్ పర్యవేక్షించారు. క్రికెట్‌లో పురుషుల విభాగంలో ఎచ్చెర్ల - చిలకపాలెం, మహిళలు విభాగంలో ఎచ్చెర్ల-తమ్మినాయుడుపేట, బాల్‌బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో ఎచ్చెర్ల, మహిళల విభాగంలో లావేరు-వెంకటాపురం, వాలీబాల్ పోటీల్లో పురుషుల విభాగంలో రణస్థలం-కొవ్వాడ మత్స్యలేశం, మహిళల విభాగంలో ఎచ్చెర్ల-తమ్మినాయుడుపేట, ఖోఖో పురుషుల విభాగంలో ఎచ్చెర్ల- కుప్పిలి, మహిళలు విభాగంలో ఎచ్చెర్ల-కుప్పిలి), కబడ్డీ పురుషుల విభాగంలో రణస్థలం-చిల్లపేట రాజాం, మహిళల విభాగంలో ఎచ్చెర్ల-జరజాం విజేతలుగా నిలిచారు. పీడీలు మొజ్జాడ వెంకటరమణ, జగదీష్, సీహెచ్ శ్రీనివాసరావు, స్పోర్ట్స్ ఇన్‌చార్జులుగా శేషు, అశోక్ పర్యవేక్షించారు.

పార్కు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అరసవిల్లిలో రూ.40 లక్షలతో పార్కు, ప్రహరీ నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పనులు చేపడుతున్నామన్నారు. 2.75 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, వడ్డి ఉదయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిగిరి వార్షికోత్సవం



షిరిడీసాయి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాదుర్లపేట కలెక్టర్ కార్యాలయం వద్ద సాయిగిరిపై ఉన్న షిరిడిసాయినాథుని మందిరం 24వ వార్షికోత్సవం గురువారం ఘనంగా ప్రారంభమైంది. కోలాటం, చెక్క భజనలు, మంగళవాయిద్యాల నడుమ సాయి నాథుడిని ఊరేగించారు. అనంతరం సాయినామ పారాయణ, పుష్పాభిషేకం, సత్సంగ ప్రసంగం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ కె.సోమనాథ్, కల్లేపల్లి జగన్మోహనరావు, గుత్తు చిన్నారావు, భక్తులు పాల్గొన్నారు.

ప్రాణాయామంతో ఆరోగ్యం



యోగా చేస్తున్న అభ్యాసకులు

శ్రీకాకుళం కల్చరల్: సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాణాయామం, యోగా అవసరమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ అన్నారు. స్థానిక ఆనందమయి ఫంక్షన్ హాలులో నాలుగురోజుల డైనమిజం ఫర్ సెల్ఫ్ నేషన్ (డీఎస్ఎన్) కోర్సు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రతినిధి డాక్టర్ అమ్మన్నాయుడు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా కోర్సులో చేరవచ్చని, వివరాలకు 9492421401, 9505677388 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఓటే వజ్రాయుధం

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు తీశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. - సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆర్ట్స్ కాలేజ్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ పి.సురేఖ



జి.సిగడాం: పెంట యూపీ పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు



రణస్థలం: గోసాంలో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయిస్తున్న వీఆర్వో శారదాబాయ్



రణస్థలం: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ శ్రీఆదిత్య కాలేజ్‌లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్



రణస్థలం: రామతీర్థాల కూడలిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు



ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని మహాత్మజ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి

భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర సిరిజ్యోతి పూజలు



బలగ నాగావళి తీరంలో బాలాత్రిపుర కాలభైరవపీఠం దేవాలయంలో పుష్యమాస పౌర్ణమి సందర్భంగా శ్రీచక్రరూపేన సిరిజ్యోతి పూజలు గురు వారం ఘనంగా నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రంపై దీపాలు వెలిగించారు. -శ్రీకాకుళం కల్చరల్

విద్యుత్ ట్రాన్స్‌ఫర్మార్ చోరీకి యత్నం

రణస్థలం: గోసాం గ్రామ సమీపంలో వ్యవసాయానికి వినియోగించే 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చోరీకి యత్నించారు. విద్యుత్ స్తంభం పైనుంచి కిందకు దించారు. తరలించేందుకు వీలు కాకపోవడంతో వదిలేసి పరారయ్యారు. ఇటీవల మండలంలో తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురికావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.